క్లుప్తంగా

తిరుమలలో అఖండ భజన



రాజాపూర్: తిర్మలాపూర్ భక్తులు తిరుమలలో ఆదివారం భ్రమరాంబిక మల్లికార్జునస్వామి భజనమండలి ఆధ్వర్యంలో అఖండ హరినామ సంకీర్తనలో పాల్గొన్నారు. హరినామ కీర్తనలు ఆలపించారు. దశరథరెడ్డి, భీమయ్య కృష్ణరెడ్డి, చంద్రయ్య, బాలయ్య, యాదయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

రాజయ్య సేవలు మరువలేం



జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): రిటైర్డ్ జిల్లా బీసీ సంక్షేమాధికారి, సంఘం అధ్యక్షుడిగా రాజయ్య చేసిన సేవలు మరువలేనివని టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు రాజీవ్‌రెడ్డి అన్నారు. ఆదివారం టీఎన్‌జీఓ భవన్లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ సంఘం ఆధ్వర్యంలో రాజయ్య సంస్మరణ సభ నిర్వహించారు. టీఎన్‌జీఓ జిల్లా కార్యదర్శి చంద్రనాయక్, కృష్ణమోహన్, వార్డెన్ల ఫోరం జిల్లా అధ్యక్షురాలు స్వప్నరాణి, కార్యదర్శి బాబురావు, కోశాధికారి శ్యామల తదతరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

సాక్షినెట్‌వర్క్: బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం కంచన్‌పల్లి, మహమ్మదాబాద్ తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ తరఫున ప్రచారం నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు భిక్షపతి, ఎంపీటీసీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్ మున్సిపాలిటీతో పాటు మండలంలోని వివిధ గ్రామాలల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీలోని 1వ వార్డులో కౌన్సిలర్ బాల్‌కోటీ, మండలంలోని పెద్దతండాలో సింగిల్ విండో చైర్మన్ కదిరె అశోక్ రెడ్డి, ముడా డైరెక్టర్ చంద్రశేఖర్‌గౌడ్ ప్రచారం చేశారు. భూత్పూర్ సంతలో డప్పు కళాకారుల ప్రదర్శన నిర్వహించారు.

వచ్చేది ప్రజా ప్రభుత్వమే

స్టేషన్ మహబూబ్‌నగర్: రాష్ట్రంలో డిసెంబర్ 3న కాంగ్రెస్ నేతృత్వంలో వచ్చేది ప్రజా ప్రభుత్వమని టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఆదివారం అభ్యర్థి యెన్నం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్‌కు వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇవ్వబోతున్నారని అన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ యెన్నం గెలుపుకోసం కృషి చేస్తామన్నారు. చంద్రకుమార్‌గౌడ్, ఎన్పీ వెంకటేశ్, బెక్కరి అనిత, సాయిబాబా, లక్ష్మణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గ్యారెంటీ పథకాలపై ప్రచారం

సాక్షి నెట్‌వర్క్: అడ్డాకుల మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జి.మధుసూదన్‌రెడ్డి సతీమణి కవిత ఇంటింటి ప్రచారం చేశారు. పార్టీ అధ్యక్షుడు శ్రీహరి, విజయమోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

గండీడ్ మండలంలోని వెన్నచేడ్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రామ్మోహన్‌రెడ్డి గెలుపు కోసం 6 గ్యారెంటీ పథకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, సర్పంచ్ పుల్లారెడ్డిపాల్గొన్నారు.

మహమ్మదాబాద్ మండల అధ్యక్షుడు కేఎం నారాయణ, మాజీ ఎంపీపీ శాంతి ప్రచారం నిర్వహించారు. గిరిధర్‌రెడ్డి, బాషా, కేశవులు, దశరథ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్ మండలంలోని తాటికొండ, పోతులమడు గ్రామాలల్లో కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు వెంకట్ నర్సింహారెడ్డి ప్రచారం నిర్వహించారు.

బీజేపీలో చేరిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు

హన్వాద: మండల పరిధిలోని రామన్నపల్లి, టంకర, గొండ్యాల్ గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఆదివారం బీజేపిలో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి మిథున్‌రెడ్డి సమక్షంలో వారందరూ కమలం కండువా కప్పుకున్నారు. ఒక్కో గ్రామం నుంచి సుమారు 100 మంది కార్యకర్తల చొప్పున, మొత్తం 3వందల మంది ఉన్నట్లు నాయకులు తెలిపారు. జిల్లా కార్యదర్శి కొండాబుచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు వెంకటయ్య, మండల నాయకులు శివలింగం, బాలగోపి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ఎట్టకేలకు చకచకా పనులు

- సిగ్నల్‌గడ్డకు తప్పనున్న దుమ్ము బెడద
- అధికారుల్లో చలనం
- పనులలో వేగం పెంచిన వైనం



సిగ్నల్‌గడ్డ వద్ద ఓ వైపు మొదలు పెట్టిన రోడ్డు విస్తరణ పనులు

జడ్చర్ల: నిర్లక్ష్యానికి నిలువుటద్దంలా నిలిచిన జడ్చర్ల సిగ్నల్‌గడ్డ పనులు ఎట్టకేలకు వేగం పుంజుకున్నాయి. ఎన్నికల సమయమనుకున్నారో.. మరేమయిన ఒత్తిడి ఉందో తెలియదు గానీ తమకేమీ పట్టనట్లుగా అంటీముట్టనట్లుగా ఉన్న అధికారులు ఒక్కసారిగా పనులపై దృష్టి సారించారు. ఇన్నాళ్లు మందకొడిగా కొనసాగిన పనులలో ఆకస్మికంగా చలనం రావడం గమనార్హం. రాత్రికి రాత్రి యంత్రాలు తరలివచ్చి పనులు మొదలు పెట్టాయని స్థానికులు అంటున్నారు. పనుల్లో భాగంగా అంబేడ్కర్ చౌరస్తా వైపు హుటాహుటిన పాత రోడ్డుపైనే మళ్లీ బీటీ వేశారు. ఇక బ్రిడ్జికి కల్వకుర్తి వైపు బీటీ వేసేందుకు పనులు మొదలు పెట్టారు. దశాబ్దాల కాలంగా సిగ్నల్‌గడ్డ వద్ద రోడ్డు సమస్యలు ఉన్నాయి. రోడ్డు, రైల్వే బ్రిడ్జి ఇరుగ్గా ఉండడంతో సిగ్నల్‌గడ్డ రోడ్డు అంటేనే దడ పుట్టే పరిస్థితి ఉండేది. ఈ నేపథ్యంలో 6 సంవత్సరాల క్రితం ఈ రహదారిని కేంద్రం జాతీయరహదారిగా ప్రకటించి విస్తరణ పనులు చేపట్టారు. అయితే జడ్చర్లకు అటు ఇటుగా రోడ్డు విస్తరణ పనులు పూర్తయినా సిగ్నల్‌గడ్డ ప్రాంతంలో మాత్రం రైల్వే బ్రిడ్జి ఉన్న కారణంగా దాదాపు కి.మీ పొడవున విస్తరణ పనులు నిలిచిపోయాయి. దాదాపు రెండేళ్ల క్రితం రోడ్డు పనులకు నిధులు మంజూరు కావడంతో పాటు టెండర్ ప్రక్రియ పూర్తయినా స్థానికంగా ఉన్న కొందరి ఇళ్లు, భవనాలకు పాక్షికంగా నష్టం వాటిల్లుతుందని ఫిర్యాదు చేయడంతో పనులు నిలిచిపోయాయి. ఇక అప్పటి నుంచి నేటి వరకు పనులు రేపు మాపు అంటూ కాలయాపన కొనసాగింది.

సిగ్నల్‌గడ్డ పట్టణానికి ఓ జంక్షన్‌లా ఉంది. ప్రాముఖ్యత కలిగిన ఈ రోడ్డుపై అటు పాలకులు ఇటు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో స్థానికంగా ప్రయాణానికి నరకయాతన పడాల్సి వచ్చేది. బ్రిడ్జిపై ఏమాత్రం సమస్య తలెత్తినా గంటల కొద్ది ట్రాఫిక్ జామ్ అవుతుంది. రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారడం, మరమ్మతు చేపట్టక పోవడంతో దుమ్ము విపరీతంగా లేచేది. ఎంతో ముఖ్యమైన దారిగా ఉన్న సిగ్నల్‌గడ్డ ఉండడంతో ఇకనైనా అధికారులు పనులను త్వరితగతిన పూర్తిచేయించాలని కోరుతున్నారు.

రూ.45.81 కోట్ల వ్యయంతో పనులు

జడ్చర్ల పట్టణంలో రైల్వే బ్రిడ్జికి అటు మూడు ఇటు మూడు ముఖ్య ప్రధాన రహదారులు కలిగి ఉన్న సిగ్నల్‌గడ్డ రోడ్డు విస్తరణ పనులకు కేంద్రం రూ.45.81 కోట్లు మంజూరు చేసింది. జడ్చర్ల నుంచి కోదాడ వరకు గల ప్రధాన రహదారిని జాతీయ రహదారిగా విస్తరించి 167వ నంబర్‌గా గుర్తించిన క్రమంలో నైనా సిగ్నల్‌గడ్డ తలరాత మారుతుందని అందరూ ఊహించారు. కానీ 167వ నంబర్ జాతీయరహదారి విస్తరణ పనులు పూర్తయినా సిగ్నల్‌గడ్డ వద్ద మాత్రం రహదారి విస్తరణ పనులు నత్తనడకన సాగాయి.

మరో బ్రిడ్జి నిర్మాణం:

సిగ్నల్‌గడ్డ వద్ద మరో రైల్వే బ్రిడ్జిని నిర్మించనున్నారు.ప్రస్తుతం ఉన్న బ్రిడ్జి పక్కనే కొత్తగా మరో బ్రిడ్జిని నిర్మించే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అయితే అటు ఇటుగా రోడ్డువిస్తరణ పనులు పూర్తిస్థాయిలో పూర్తయిన తరువాత రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది.

త్వరగా పూర్తి చేయాలి



సిగ్నల్‌గడ్డ రహదారి అంటేనే ఇబ్బంది అనే పరిస్థితి ఉంది. రోడ్డుపై ఎక్కడికక్కడ గుంతలు ఉన్నాయి. దుమ్ము విపరీతంగా రేగడంతో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. రోడ్డును అనుసరించి ఉన్న దుకాణ దారులు, వ్యాపారులు దుమ్ముతో ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు విస్తరణ పనులు ఇకనైనా త్వరగా పూర్తిచేయాలి.

–అబిదాలి మహ్మద్, జడ్చర్ల

తూకంలో మోసం

- కాంటా, బాట్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు



మాంసం తూకాలను పరిశీలిస్తున్న పోలీసులు

దేవరకద్ర: పట్టణంలో మాంసం విక్రయాల తూకంలో మోసానికి పాల్పడుతున్నారని పలువురు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కిలో మాంసం తీసుకుంటే 200- 300 గ్రాముల వరకు తక్కువగా ఇస్తున్నారని, కాంటా బాట్లకు కోత పెట్టి మోసానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. దీంతో పోలీసులు మార్కెట్‌కు వచ్చి మాంసం విక్రయాలను పరిశీలించారు. తూకంలో తక్కువగా రావడం చూసిన వారు మాంసం విక్రయించే కాంటా, బాట్లను స్వాధీనం చేసుకున్నారు.

విజిలెన్స్‌పై అవగాహన ర్యాలీ



మొక్కలు నాటుతున్న యూబీఐ రీజనల్ హెడ్ సత్యనారాయణ

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ) ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని రీజినల్ కార్యాలయం నుంచి మెట్టుగడ్డలోని మన మహబూబ్‌నగర్ ఆర్చ్ వరకు విజిలెన్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం క్రికెట్ గ్రౌండ్స్‌లో ఇంటర్ బ్రాంచి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడమే గాక మొక్కలు నాటారు. కార్యక్రమంలో యూబీఐ రీజినల్ హెడ్ ఆర్.సత్యనారాయణ, ఏడీఎంలు డి.వెంకటేశ్వర్లు, శ్రీనివాసమూర్తి, బ్యాంకు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

‘రెయిన్ బో’లో రంగోత్సవం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డీఈఓ రవీందర్

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని రెయిన్‌బో పాఠశాలలో ఆదివారం ఘనంగా రంగోత్సవం నిర్వహించారు. ఈమేరకు పలు పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు చక్కని పేయింటింగ్స్ వేసి ఆకట్టుకున్నారు. జూనియర్స్ విభాగంలో 800 మంది, సీనియర్స్ విభాగంలో 500 మంది పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా డీఈఓ రవీందర్ హాజరై ప్రసంగించారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. యాజమాన్యాన్ని అభినందించారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు, సర్టిఫికెట్లు అందించారు. కరస్పాండెంట్ మధుసూదన్‌రెడ్డి, ప్రైవేటు స్కూల్స్ సంఘం అధ్యక్షుడు ప్రభాకర్, ప్రిన్సిపాల్ మమత, వైస్ ప్రిన్సిపాల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

దళితుల సంక్షేమానికి గండి



సంతకాల సేకరణలో నాయకులు

మహబూబ్‌నగర్ రూరల్: రాజ్యాంగ రిజర్వేషన్లు, హక్కుల సాధన కోసం దేశ వ్యాప్తంగా పోరాటాలు చేస్తామని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం.కుర్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ అన్నారు. సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో సంతకాల సేకరణ చేపట్టారు. దళిత, గిరిజన మహిళల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తామన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం హక్కులను హరిస్తోందని, దళితుల సంక్షేమనికి గండి కొడుతున్నారని అన్నారు. మనువాదాన్ని ముందుకు తీసుకువస్తున్నారని, దేశ సంపదను కొద్దిమందికి అప్పగిస్తున్నారని ఆరోపించారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు, గ్రామీణ ఉపాధిహామీ పథకం, విద్య, వైద్యం తదితర అంశాలపై మాట్లాడారు. తెలంగాణలో ప్రతి దళిత కుటుంబానికి 125 గజాల స్థలం కేటాయించి ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. డిసెంబర్ 4న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించామని తెలిపారు. సత్యం పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిరావాలి

అడ్డాకుల: దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో సోమవారం జరిగే సీఎం కేసీఆర్ సభకు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని మూసాపేట జెడ్పీటీసీ సభ్యుడు జి.ఇంద్రయ్యసాగర్ కోరారు. మూసాపేట మండలంలోని గ్రామాల్లో ఆదివారం ఆయన పర్యటిస్తూ పార్టీ శ్రేణులను బహిరంగ సభకు సమాయత్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే హామీల అమలు



జిల్లాకేంద్రంలో యెన్నం ప్రచారం

స్టేషన్ మహబూబ్‌నగర్: కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. 16వ వార్డు బోయపల్లిలో ఆదివారం జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి అబ్దుల్ హక్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ కార్యకర్తలు, మైనార్టీ వర్గం నుంచి పలువురు యెన్నం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అసెంబ్లీ ఇన్‌చార్జ్ మొయిన్‌అలీ, నాయకులు చంద్రకుమార్‌గౌడ్, ఎన్పీ వెంకటేశ్, సిరాజ్ ఖాద్రీ, అమరేందర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ: ఎమ్మెల్యే అభ్యర్థి యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పెద్దర్పల్లిలో పార్టీలో చేరికల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సోనియమ్మ రుణం తీర్చుకునే సమయం వచ్చిందన్నారు. పీసీసీ కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, రాష్ట్ర నాయకుడు ఎన్పీవెంకటేష్, జిల్లా గౌడసంఘం అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్‌లు మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్‌కు చెందిన దాదాపు 150మంది కాంగ్రెస్‌లో చేరారు. పెద్దర్పల్లి మాజీ సర్పంచ్ రామస్వామిగౌడ్, మాజీ ఎంపీపీ వెంకన్న, ఎంపీటీసీ మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణతోనే జీవితాల్లో వెలుగులు



మహబూబ్‌నగర్ రూరల్: ఎస్సీ వర్గీకరణతోనే మాదిగల జీవితాల్లో వెలుగులు నిండుతాయని ఎమ్మార్పీఎస్ (టీఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపోగు శ్రీనివాస్ అన్నారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద ఎమ్మార్పీఎస్ (టీఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగల యుద్ధభేరి మహాసభకు వెళ్లే వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పిన బీజేపీ చివరకు మోసం చేసిందని అన్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జయన్న, మహిళా విభాగం అధ్యక్షురాలు జయమ్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్ల శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి సర్పంచ్, 13 మంది ఉపసర్పంచ్‌లు



పార్టీలో చేరుతున్న నాయకులు

కోయిల్‌కొండ: మండలంలోని పారుపల్లి సర్పంచ్ మణెమ్మతో పాటు 200మంది బీఆర్‌ఎస్ కార్యకర్తలు, 13 గ్రామాల డిప్యూటీ సర్పంచ్‌లు, 11గ్రామాల యాదవసంఘం అధ్యక్షులు కాంగ్రెస్‌లో చేరారు. నారాయణపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుంభం శివకుమార్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనపై ప్రజలు విసిగిపోయారని ఆయన అన్నారు. నాయకులు రాజారాఘుపతిరెడ్డి, రవీందర్, విద్యాసాగర్‌గౌడ్, థావుర్యానాయక్, దశరథరెడ్డి, సుధాకర్‌రెడ్డి, బండియాదవ్‌కుమార్, రామస్వామి, శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్రలో బైక్ ర్యాలీ



బైక్ ర్యాలీలో పాల్గొన్న నాయకులు

సాక్షి నెట్‌వర్క్: దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అభ్యర్థి జి.మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో వందలాది మంది పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. పట్టణంలోని ఆర్వోబీపై సాగిన ర్యాలీ కోయిల్‌సాగర్ రోడ్డు మీదుగా చిన్నరాజమూర్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డితో పాటు, మాజీ ఎమ్మెల్యే సీతాదయాకర్‌రెడ్డి, టీపీసీసీ నాయకులు అరవింద్‌రెడ్డి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. చిన్నరాజమూర్, కోయిల్‌సాగర్, అడవి అజిలాపూర్, నార్లోనికుంట్ల, బస్వాపూర్, నాగారం, పెద్దరాజమూర్ తదితర గ్రామాల్లో ప్రచారం కొనసాగింది. వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరారు.

కాంగ్రెస్‌లోకి డోకూర్ సర్పంచ్....

డోకూర్ సర్పంచ్ రామకృష్ణారెడ్డి తన అనుచరులతో కలిసి ఆదివారం మాజీ ఎమ్మెల్యే సీతాదయాకర్‌రెడ్డి, అభ్యర్థి మధుసూదన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. దివిటి రాజు, మోగిలన్న, నాగన్న, ఎల్లారెడ్డి, వెంకటన్న, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మనస్తాపంతో సబ్‌కాంట్రాక్టర్ ఆత్మహత్యాయత్నం

మహబూబ్‌నగర్ క్రైం: నిర్మించిన పలు రకాల భవనాలకు సంబంధించిన బిల్లులు మంజూరు కావడం లేదని మనస్తాపంతో సబ్ కాంట్రాక్టర్ ఆత్మహత్యాయత్నం చేశాడు. వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్‌వీఎస్ వెనుక భాగంలో నిర్మిస్తున్న జర్నలిస్టుల డబుల్ బెడ్రూం ఇళ్లతో పాటు మరికొన్ని కాంట్రాక్ట్ పనులు చేయిస్తున్న జైకుమార్ శనివారం రాత్రి పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. నిర్మించిన భవనాలకు సంబంధించి బిల్లులు ఇవ్వకుండా ప్రధాన కాంట్రాక్టర్ పెండింగ్‌లో పెట్టడంతో ఆత్మహత్యాయత్నం చేసినట్లు సమాచారం. చికిత్స నిమిత్తం మొదట ఎస్‌వీఎస్‌కు తరలించినా.. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించారు. ఈ ఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని రూరల్ ఎస్ఐ వెంకటేశ్వర్లు వెల్లడించారు.

మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయం



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నవాబుపేట: మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం రేకుల చౌడాపూర్‌కు చెందిన బాలస్వామి ఆయన అనుచరులతో కలిసి జిల్లా కిసాన్‌సెల్ పదవికి రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరిన సందర్భంగా మాట్లాడారు. కేసీఆర్ సీఎం కాగానే పథకాలు తీసుకువచ్చి అనతికాలంలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని వివరించారు. కాంగ్రెస్ గ్యారెంటీలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, మండల అధ్యక్షుడు నర్సింలు, జిల్లా నాయకులు నాగిరెడ్డి, రామ్మోహన్, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్: కాంగ్రెస్ పార్టీ 55 ఏళ్ల అవకాశం ఇస్తే తాగేనీరు కూడా ఇవ్వలేదని.. అలాంటి వారికి అవకాశం ఇస్తే అధో గతే ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆయన సమక్షంలో అమ్మపల్లి, బాలానగర్, గుండేడ్, మేడిగడ్డ తండా, చింతకుంట తండా వారు పార్టీలో చేరారు. డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, జెడ్పీటీసీ కల్యాణి, వైస్ ఎంపీపీ వెంకటచారి, నాయకులు పాల్గొన్నారు.

రాజాపూర్: ముదిరెడ్డిపల్లి యువకులు ఆదివారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరారు.

బీసీ సీఎం ప్రకటన సాహసం



మాట్లాడుతున్న చిత్తరంజన్‌దాస్

నవాబుపేట: బీజేపీ తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి బీసీ సీఎంను చేస్తామంటూ సాహసోపేత నిర్ణయం ప్రకటించిందని జడ్చర్ల అభ్యర్థి చిత్తరంజన్‌దాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు. కేసీఆర్ నియంత పాలనకు చరమగీతం పాడాలని అన్నారు. దళితుడిని సీఎం చేస్తానని మాటా తప్పాడని అన్నారు. కాంగ్రెస్ సైతం సీట్లను డబ్బులకు అమ్ముకుంటోందన్నారు. ప్రజలు వారికి బుద్ధి చెప్పాలన్నారు.

రేపు నామినేషన్

బీజేపీ అభ్యర్థిగా మంగళవారం జడ్చర్లలో నామినేషన్ వేస్తున్నట్లు చిత్తరంజన్‌దాస్ ప్రకటించారు. గోవా ముఖ్యమంత్రి హాజరవుతారని తెలిపారు. మండల అధ్యక్షుడు రాజు, జిల్లా నాయకులు యాదయ్య, శ్రీనివాస్, కొల్లినర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

అడ్డాకుల: మూసాపేట మండలం కొమిరెడ్డిపల్లిలో ఇటీవల మాజీ సర్పంచ్ శ్రీనివాసులు మృతి చెందగా.. బాధిత కుటుంబాన్ని ఆదివారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. శ్రీనివాసులు చిత్రపటంపై పూలమాల వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ సభ్యుడు ఇంద్రయ్యసాగర్, పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహ, కొండయ్య తదితరులు ఉన్నారు.

విశ్వరూప మహాసభ జయప్రదం చేయండి



హన్వాడలో పోస్టర్లతో నాయకులు

సాక్షి నెట్‌వర్క్: హైదరాబాద్‌లో ఈనెల 11న జరగనున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని నాయకులు అన్నారు.

హన్వాడలో ఆదివారం వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కావలి కృష్ణయ్య, మండల అధ్యక్షుడు బొక్కిరాములు తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్లలో పోస్టర్లను ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బచ్చాళ్ల వినోద్‌కుమార్ ఆవిష్కరించారు. ఎంఎస్పీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ జంగయ్యమాదిగ, నాయకులు పాల్గొన్నారు.

భూత్పూర్‌లో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కావలి కృష్ణయ్య, పోలే బాలయ్య, ఎంపీటీసీ ఊషన్న నాయకులు పాల్గొన్నారు.

మిడ్జిల్‌లో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన వారిలో ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ జంగయ్య నాయకులు పాల్గొన్నారు.

ఇష్టానుసారం మాట్లాడితే సహించం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ నర్సింహులు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): కాంగ్రెస్ నాయకులు మంత్రి శ్రీనివాస్ గౌడ్ గురించి ఇష్టానుసారం మాట్లాడితే సహించేది లేదని మున్సిపల్ చైర్మన్ నర్సింహులు అన్నారు. ఆదివారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. సంబంధం లేని అంశాల్లో మంత్రిని లాగొద్దన్నారు. పదవుల కోసం పార్టీ మారిన రాధా అమర్ ఆమె భర్త అమర్ విశ్వసనీయత గురించి మాట్లాడితే జనం నవ్వుకుంటారని అన్నారు. జైలుకు వెళ్లిన వారు ధర్మం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్ ఏమాత్రం క్యాడర్ లేని వెంకటేష్ మారినన్ని పార్టీలు మరెవరూ మారి ఉండరన్నారు. మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ రవికిషన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శివరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, కౌన్సిలర్ అనంతరెడ్డి నాయకులు పాల్గొన్నారు.